క్లుప్తంగా

ఏటీఓగా బాధ్యతల స్వీకరణ


ఇమ్మానియేల్ రాజ్‌కు సన్మానం

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ ఏటీఓగా దాసరి మైకేల్ ఇమ్మానియేల్ రాజ్ బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూపు–1 ఫలితాల్లో ఉద్యోగం సాధించి హుస్నాబాద్ ఏటీఓగా బుధవారం విధుల్లో చేరారు. ఇక్కడ ఏటీఓగా ఐదేళ్లపాటు విధులు నిర్వహించిన రాజయ్య మంగళవారం పదవీ విరమణ పొందారు. నూతన ఏటీఓను ఎస్టీఓ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

'సాదాబైనామా' సమస్యలకు పరిష్కారం


తహసీల్దార్ మాధవి

నంగునూరు(సిద్దిపేట): సాదాబైనామా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తహసీల్దార్ మాధవి చెప్పారు. తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె రెవెన్యూ సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించి దరఖాస్తులపై ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాదాబైనామా కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు నోటీసులు అందజేస్తున్నామన్నారు. మండలంలో మొత్తం 1,469 దరఖాస్తులు వచ్చాయని, అందులో 1,270 మంది రైతులకు నోటీసులు అందజేశామని చెప్పారు. పట్టా భూములను సాదాబైనామా కింద కొనుగోలు చేసిన భూములకు సంబంధించి భూమి అమ్మిన, కొనుగోలు చేసిన వారికి సమాచారం ఇస్తున్నామని చెప్పారు. కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

కొందరిని మినహాయించండి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న కొందరు ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని పీఆర్టీయూ నాయకులు కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డికి బుధవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథం అవసరం



మాట్లాడుతున్న రాజిరెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): విద్యార్థులు చదువుతోపాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి పిలుపునిచ్చారు. లద్నూరులో వారం రోజులుగా కొనసాగిన ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరం బుధవారంతో ముగిసింది. స్థానిక హైస్కూల్‌లో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు బహుమతులు అందజేశారు. దాతలు, నిర్వాహకులను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్, ఇన్‌చార్జి హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయుడు ప్రతికంఠ రామ్మూర్తి, సిద్దిరాములు, అధ్యాపకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

8 నుంచి బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న కులసంఘాల ప్రతినిధులు

దుబ్బాక: దుబ్బాకలో 8 నుంచి నాలుగు రోజులపాటు బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహించనున్నట్లు వేదపండితులు వేలేటి రామకృష్ణశర్మ, రొట్టె రాజమౌళి, కుల సంఘాల పెద్దలు తెలిపారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద వివిధ కుల సంఘాల పెద్దలు, పార్టీల నాయకులు బుధవారం ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. పీఠాధిపతి మాధవనంద సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు.

జయజయహే.. మహిషాసురమర్దిని..

దేవీ శరన్నవరాత్రులు జిల్లా వ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్నాయి. గ్రామాలు, పట్టణాలలోని ఆలయాలు, మండపాల వద్ద అమ్మవార్లు బుధవారం మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దుర్గాదేవిని వైభంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమార్చనలు చేశారు. చంద్లాపూర్‌లోని మండపంలో ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


చిన్నకోడూరు(సిద్దిపేట): చంద్లాపూర్‌లో దుర్గాదేవికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు


మిరుదొడ్డి(దుబ్బాక): సుహాసినీ పూజలో పాల్గొన్న భక్తులు


సిద్దిపేట: లక్ష్మీదేవిపల్లిలో..


మిరుదొడ్డి(దుబ్బాక): మహిషాసురమర్దినిగా..


రాజరాజేశ్వరీమాతగా కన్యకాపరమేశ్వరిగా..


ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అమ్మవారి గీతం ఆవిష్కరణ

సద్దుల బతుకమ్మ సందడి

జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలలో బతుకమ్మ వేడుకల సందడి కొనసాగుతోంది. బుధవారం సద్దుల బతుకమ్మ సంబురాలు సందడిగా సాగాయి. మహిళలు తీరొక్క పూలతో భారీ బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో అందంగా పేర్చారు. ప్రధాన కూడళ్లలో ఉంచి ఉత్సాహంగా బతుకమ్మ ఆడి సందడి చేశారు. అనంతరం చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.


వర్గల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


దుబ్బాక: చిట్టాపూర్‌లో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు


మిరుదొడ్డి(దుబ్బాక): బతుకమ్మలతో మహిళలు


దుబ్బాకటౌన్: రాయపోల్‌లో..

ప్రజలకు బాకీ పడింది బీఆర్‌ఎస్సే

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్


మాట్లాడుతున్న అత్తు ఇమామ్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలకు బాకీ పడింది బీఆర్‌ఎస్సేనని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ విమర్శించారు. సిద్దిపేటలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్‌కు అధికారం ఇస్తే పది సంవత్సరాల పాటు రాష్ట్ర సంపదను దోచుకు తిన్నారని ఆరోపించారు. అందుకే ప్రజలు బుద్ధి చెప్పి ప్రతిపక్ష హోదాలో కూర్చో బెట్టారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేసి చూపిస్తారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో గ్యాదరి మధు, గయాజొద్దిన్, అర్షద్, హుస్సేన్, బాబా, ఫరీద్, బబ్బు, నజ్జు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీఓగా కరుణాకర్


కరుణాకర్

కొమురవెల్లి(సిద్దిపేట): మండల ఇన్‌చార్జి ఎంపీఓగా గురువన్నపేట పంచాయతీ కార్యదర్శి చిలుక కరుణాకర్‌ను నియమిస్తు కలెక్టర్ హైమావతి బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీఓ శ్రీనివాసవర్మ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కరుణాకర్ మాట్లాడుతూ అధికారులు తమపై ఉంచిన నమ్మకాన్ని దృష్టిలో పెట్టుకుని స్థానిక ఎన్నికల్లో తన వంతు కృషిచేస్తానన్నారు.

ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శ

సిద్దిపేటజోన్: జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు బుధవారం పలువురిని పరామర్శించారు. మంగళవారం మృతి చెందిన వెంకటేశ్వరాలయం ప్రధాన అర్చకుడు రఘు కుటుంబ సభ్యులు, అదేవిధంగా షిర్డీసాయిబాబా దేవాలయం మాజీ చైర్మన్ శ్రీనివాస్ తల్లి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్స్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు వేణుగోపాల్‌రెడ్డి, సాయిరాం తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

చిన్నకోడూరు(సిద్దిపేట)/నంగునూరు(సిద్దిపేట): మండల పరిధిలోని చిన్నకోడూరు, చంద్లాపూర్ గ్రామాల్లో బుధవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డుల పేరిట ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, జిల్లా నాయకులు శ్రీనివాస్, పాపయ్య, సదానందం, ఉమేశ్ చంద్ర, శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి తదితరులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగట్టే విధంగా ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డు అందజేస్తామన్నారు. అలాగే నంగునూరు మండలంలోని అన్ని గ్రామాల్లో మాజీ జెడ్పీవైస్ చైర్మన్ రాగుల సారయ్య ఆధ్వర్యంలో కార్డులు పంపిణీ చేశారు. సోమిరెడ్డి, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కు అందజేత

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని తిగుల్ గ్రామానికి చెందిన చౌదరి గణేశ్‌కు మంజూరైన రూ.38 వేల సీఎం సహాయనిధి చెక్కును డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి బుధవారం అందజేశారు. అదే గ్రామంలో కాంగ్రెస్ నేత మ్యాకల ముత్యాలు మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

నిరుపేదలకు అండగా ఉంటా..


పేదలకు దుస్తులు అందజేసిన ఫారూఖ్ హుస్సేన్

మిరుదొడ్డి(దుబ్బాక): పదవిలో ఉన్నా.. లేకున్నా దుబ్బాక నియోజకవర్గంలోని నిరుపేదలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. దసరాపండుగ సందర్భంగా అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని జంగపల్లిలో పలువురు పేదలకు బుధవారం నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలోనే గొప్ప సంతృప్తి దాగి ఉందన్నారు. మాజీ సర్పంచ్ యాదగిరి, నాయకులు షాబుద్దిన్, సిద్ధారెడ్డి, భూమయ్య పాల్గొన్నారు.

సేవ చేయడంలోనే సంతృప్తి

దుబ్బాకటౌన్: పేద ప్రజలకు సేవ చేయడమే జీవిత లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. రాయపోల్ మండలం తిమ్మక్‌పల్లిలో పేదలకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఓట్ల కోసం రాలేదని, పార్టీలకు అతీతంగా పేదలకు సహాయం అందించేందుకు ముందు వరుసలో ఉన్నానన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యాదగిరి, బీఆర్‌ఎస్ నాయకులు దయాకర్, రాజిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మంజూర్, స్వామి, దయాకర్‌రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.